ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 17, జూలై 2023

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటా..

- బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17: బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆపద సమయంలో అండగా ఉంటామని బీఆర్ఎస్ నేత దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గోల్నాక తులసీరాంనగర్ కు చెందిన పార్టీ సీని యర్ నాయకుడు మల్లేశ్ గౌడ్ ఇటీవల ఇంట్లో కాలు జారి స్వల్పగాయాలు కాగా.. ఈ విషయం తెలుసుకున్న దూసరి ఇయ్యాల మల్లేశ్ గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలు కోవాలని ఆయన ఆకాంక్షించారు.

మల్లేశ్ గౌడ్‌ను పరామర్శిస్తున్న దూసరి

హైదరాబాద్‌కు మరో అద్భుత ప్రాజెక్ట్.. ఔటర్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర

2

టార్గెట్ అదే.. కాంగ్రెస్ నేతృత్వంలో '2024' యాక్షన్ ప్లాన్..

బెంగళూరులో వేదికగా..

2

కరెంటు కష్టాలకు కాంగ్రెస్సే కారణం

- మంత్రి ఎర్రబెల్లి ఫైర్

2

మహంకాళీ ఆలయం వద్ద రంగం భవిష్యవాణి వినిపిస్తున్న అమ్మవారు



మహంకాళీ అమ్మవారిగా దర్శనమిచ్చిన అమ్మవారు.

సల్లంగ చూస్తా.. ఊరి బొడ్రాయి పునర్ నిర్మించాలి

అంబర్‌పేట మహంకాళీ రంగంలో అమ్మవారు...

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17: అంబర్ పేటలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఇయ్యాల అంబర్ పేట మహంకాళీ ఆలయం వద్ద రంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాగ్ అంబర్ పేట మల్లన్న గుడికి చెందిన ఏర్పుల విజయ్ భవిష్యవాణి (రంగం) వినిపించారు.. తనకు ఈ ఏడు జరగిన పుజలపై అమ్మవారు సంతృప్తి చెందారు. అందరిని రక్షిస్తానని అమ్మవారు అభయమిచ్చారు. పాడిపంటలు పుష్కలంగా పండుతున్నాయని.. పంటలే కాదు చెట్లు కూడా పెంచాలని అమ్మవారి సూచించారు. ఈ ఏడాది కూడా వర్షాలకు కొదవలేదని.. కోరినన్ని వర్షాలు ఉన్నాయని అమ్మవారు చెప్పారు. అయితే బుర్జుగల్లీ హనుమాన్ ఆలయంతో పాటు ఊరి బొడ్రయి పునర్ నిర్మాంచాలని అమ్మవారు సూచించారు. అందరినీ సల్లంగ చూస్తానని భవిష్యవాణి వినిపించారు.....

బోనమెత్తిన అంబర్‌పేట... హాజరైన ప్రముఖులు

గోల్నాక శాంతి నగర్ అమ్మ వారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మ వారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17: శివసత్తుల పూనకాలు, పోతరాజుల డ్యాన్సులు, డప్పుల ధరువులు, తొట్టెళ్లు ఫలహారపు బండ్ల ఊరేగింపుతో నిన్ని ఆదివారం అంబర్ పేట నియోజకవర్గం బోనమెత్తనుంది. అంబర్ పేట మహంకాళీ ఆలయంలో ఇంకా బోనాల సందడి కొనసాగుతున్నది. ఇయ్యాల రాత్రి అమ్మవారి సాగనంపుతో బోనాలు ముగియనున్నాయి. ప్రకృతిని ఆరాధించి అమ్మవారిని పూజించే ఆచారం నేటికి తెలంగాణలో ఉందనడానికి ఈ బోనాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కాగా.. నిన్ని అంబర్ పేట మహంకాళి బోనాల జాతర సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకం , 8 గంటల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించారు . అమ్మవారిణి దర్శించిన వారిలో హరియనా గవర్నర్ బండారు దత్రాత్రేయ గారు , మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతురావు , హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి , మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్ , పొన్నం ప్రభాకర్ , మాజీ మంత్రి కృష్ణ యాదవ్ , బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్ రావు, బీజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతంరావు , కార్పొరేటర్లు బి. పద్మవెంకటరెడ్డి , దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ , వై అమృత , ఉమారమేష్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు కె. పద్మావతి డీపీ రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

శాంతినగర్ అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పిస్తున్న స్థానికులు



అంబర్‌పేట మహంకాళీ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్

మహంకాళీ ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి రజిని ప్రత్యేక పూజలు

అమ్మవారి ఆలయ పోతరాజు ప్రవీణ్ కుమార్ విన్యాసాలు

అమ్మారిని దర్శించుకుంటున్న భక్తులు

మహంకాళీ ఆలయం వద్ద భక్తులను అలరిస్తోన్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17:

44: జైస్వాల్ గార్డెన్ మైసమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల జాతర సందర్భంగా మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి రెడ్డి డీపీ రెడ్డి అమ్మవారిని దర్శి దర్శికున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, యాదవ రెడ్డి, బి మధుసూదనాచారి, పి వెంకటేశ్ గౌడ్, బి. వినోద్ కుమార్ తదితరులు ఆమెను సన్మానించారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17:

నల్లకుంట రత్నా నగర్‌లో నిర్వహించిన రంగం కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

గోల్నాక శంకర్ నగర్‌లో ఫలహారపు బండి ఊరేగింపులో బీఆర్ ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 17: టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇయ్యాల మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నేత .వి. హనుమంతరావును బాగ్ అంబర్ పేటలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. నియోజకవర్గం టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

ఆ ఒక్క పనితో కోమటిరెడ్డి హీరో అయ్యారు..

అధికార పార్టీని ఇరకాటంలోకి నెట్టి..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: గత మూడు రోజులు ఉచిత విద్యుత్ అంశంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రేవంత్ రెడ్డి వాఖ్యలు కొంత పార్టీకి డ్యామేజ్ చేశాయి అని సొంత పార్టీ నేతలు భావిస్తున్న తరుణంలో సస్పెన్స్ ఎంట్రీ ఇచ్చారు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ కు దీటైన సమాధానం ఇస్తూ అధికార పార్టీని ఆత్మరక్షణలో పడేశారు. దీంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆక్టివిటీ పై సొంత పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. ఉచిత కరెంటు ఇవ్వొద్దని రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ ఎదురుదాడి మొదలుపెట్టగానే ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగంలోకి దిగి మొదట డ్యామేజ్ కంట్రోల్ చేసే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరిం చారంటూ గట్టి జవాబిచ్చారు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అంతే కాదు అసలు తెలంగాణలో ఎక్కడా 10 గంటలకు మించి కరెంటు రావడం లేదంటూ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, మంత్రి కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు ఎంపీ కోమటిరెడ్డి. దమ్ముంటే తనతో ఫీల్డ్ విజిట్‌కు రావాలని సవాల్ విసిరారు ఎంపీ కోమటిరెడ్డి. దీంతో చర్చ కాస్తా రేవంత్ రెడ్డి వాఖ్యలను పక్కకు తప్పించి విద్యుత్ ఎన్నిగంటలు సరఫరా అవుతుందనేదానిపైకి మళ్ళింది.. వెనువెంటనే ఫీల్డ్ విజిట్‌కు దిగిన ఎంపీ కోమటిరెడ్డి..

యాదాద్రి భువనగిరి జిల్లా లో సబ్ స్టేషన్‌లు పరిశీలిస్తూ 11 గంటలకు మించి ఏ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా కావడం లేదని నిరూపించారు. దీంతో అధికార పార్టీని ఇరకాటంలోకి నెట్టడంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూర్తిగా సక్సెస్ అయ్యారు.

కరెంటు కష్టాలకు కాంగ్రెస్సే కారణం

- మంత్రి ఎర్రబెల్లి ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, పాలకుర్తి, జూలై 17: ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్. అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు. అయినా బుద్ధిరాలేదు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలట. వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారు. నవ్వులపాలైన ఆ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిప్పులు చెరిగారు. రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం, ముత్తారం, పాలకుర్తి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కాంగ్రెస్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ మూరంగా మాట్లాడుతున్నది. తప్పుడు ప్రచారాలు చేస్తున్నది. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నదని మండిప్డారు.

అమెరికాలో అంట్లు తోమడం కాదు..

కేటీఆర్‌పై ట్విట్టర్‌లో రేవంత్ రెడ్డి ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: 'వ్యవసాయం అంటే అమెరికాలో అంట్లు తోమడం కాదు డ్రామారావు. ఎవుసం అంటే జూబ్లిహిల్స్ గెస్ట్ హౌజ్

లలో సేద తీరడం కాదు. సినిమా వాళ్లతో పార్టీలు చేసుకోవడం కాదు. అది మట్టి మనసుల పరిమళం. మట్టి మనుషుల ప్రేమ. ఎడ్లు - వడ్లు అని ప్రాసకోసం పాకులాడే... 'గాడిద'కేం తెలుసు గంధపు చెక్కల వాసన' అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి కేటీఆర్ పై ట్విట్టర్ లో ఫైరయ్యారు.

కేదార్‌నాథ్ ఆలయ పరిసరాల్లో

ఫోటోగ్రఫీ నిషేధం

ఇటీవలి ఘటనలతో ఆదేశాలు ఇచ్చిన ఆలయ కమిటీ

ఇయ్యాల్టి న్యూస్, రుదప్రయాగ్, జూలై 17: కేదార్‌నాథ్ ఆలయపరిసరాల్లో ఫోటోగ్రఫీని నిషేధించారు. తాజాగా బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఈ విషయాన్ని ప్రకటించింది. కేదార్‌నాథ్ ఆలయ పరిసరాల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీని నిషేధిస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఆ వార్నింగ్‌కు చెందిన పోస్టర్లను ఆలయం వద్ద పోస్టు చేశారు. ఒకవేళ ఎవరైనా ఫోటోలు తీయడం కానీ, వీడియో రికార్డింగ్ కానీ చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు

చెప్పారు. మొబైల్ ఫోన్లతో ఆలయ పరిసరాల్లోకి ఎవరూ ప్రవేశించరాదని, సీసీటీవీ కెమెరాల నిఘా ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కేదార్‌నాథ్ ఆలయానికి వచ్చే భక్తులు వినమ్రంగా ఉండే దుస్తులు ధరించాలని, ఎందుకంటే ఇటీవల కొన్ని అభ్యంతరకరమైన సంఘటనలు జరిగాయని, అందుకే కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు అజయ్ అజేంద్ర తెలిపారు. కొందరు భక్తుల ప్రవర్తన ఆమోదయోగ్యం లేదని ఆలయ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. మార్గదర్శకాలను కఠినంగా అమలు చేసేందుకే వార్నింగ్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం వద్ద ఇటీవల ఓ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌కు లవ్ ప్రపోజ్ చేసింది. ఆ వీడియో ఒకటి వైలర్ అయ్యింది. ఇంటర్నెట్‌లో దాని గురించి తీవ్ర చర్చ కూడా సాగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తర్వాత తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నది. వీడియోలు, రీల్స్‌పై దృష్టి పెట్టడం వల్ల మత పవిత్రత దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

హైదరాబాద్‌కు మరో అద్భుత ప్రాజెక్ట్..

ఔటర్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: మహా నగరానికి మరో అద్భుత ప్రాజెక్ట్ రానుంది. గ్రేటర్‌లో ఉన్న లక్షలాది మంది గొంతు తడిపే వినూత్న ప్రాజెక్ట్‌కు హైదరాబాద్ జలమండలి శ్రీకారం చుట్టనుంది. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేదే ఔటర్ రింగ్ మణిహారం.. ఇప్పుడు ఈ మణిహారానికి తోడు భాగ్యనగర సిగలో మరో జలహారం సొబగులు అద్దుకోబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు ఔటర్ మణిహారం చెక్ పెడితే.. నగరంలో నీటి సమస్యలకు చెక్ పేట్టేందుకు ఈ జలహారం రూపు దిద్దుకుంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 158 కిలోమీటర్ల మేర భారీ పైప్ లైన్లు.. రిజర్వాయర్లు నిర్మించి వాటి ద్వారా నగరంలోకి నీరు సప్లై చేయనుంది హైదరాబాద్ జలమండలి.ప్రస్తుతం కృష్ణ గోదావరి సింగూరు మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. అయినప్పటికీ ప్రతి రోజూ అందరికీ తగినంత నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. దానికి కారణం.. నగరంలో అంతకంతకూ పెరుగుతున్న జనాభా. తగ్గిపోతున్న నీటివనరులు. ఈ నీటి కష్టాలకు చెక్ పెట్టేలా.. 2050 నాటికి పెరిగే గ్రేటర్ జనాభాను దృష్టిలో ఉంచుకుని ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది హైదరాబాద్ జలమండలి. ప్రస్తుతం నగరానికి నీటి సరఫరా చేస్తున్న ఏదైనా ప్రాజెక్టుకు నీటి కొరత ఏర్పడితే.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ భారీ రింగ్ మెయిన్ ప్రాజెక్టును చేపడుతున్నారు అధికారులు.

టార్గెట్ అదే.. కాంగ్రెస్ నేతృత్వంలో

'2024' యాక్షన్ ప్లాన్..

బెంగళూరులో వేదికగా..

ఇయ్యాల్టి న్యూస్, బెంగళూరు, జూలై 17: అన్ని పార్టీల చూపు 2024 ఎన్నికలే.. ఎలాగైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టలన్న లక్ష్యంతో కాంగ్రెస్ నేతృత్వంలోని మిత్రపక్షాలు ముందుకు సాగుతున్నాయి. ఎన్నికలే లక్ష్యంగా కర్ణాటకలోని బెంగళూరులో నేడు, రేపు రెండు రోజుల పాటు విపక్షాల సమావేశం జరుగుతోంది..

నితీష్ నేతృత్వంలో జరిగిన ప్రతిపక్ష ఐక్యత సమావేశానికి ఇప్పటికే మొత్తం 25 పార్టీల మద్దతును కూడగట్టింది.

దీనిలో భాగంగా పాట్నా వేదికగా తొలి సమావేశం విజయవంతం అవ్వడంతో.. విపక్షపార్టీలు మరో ముందడుగు వేశాయి.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల బూస్ట్‌తో బెంగళూరు వేదికగా కాంగ్రెస్..

రెండో సమావేశాన్ని నిర్వహిస్తోంది. 2024 లోక్‌సభ

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య ఫ్రంట్‌ను స్థాపించే ప్రయత్నాలలో భాగంగా బెంగళూరులో జరిగే ఈ సమావేశానికి

కనీసం 26 ప్రతిపక్ష పార్టీల నాయకులు హాజరయ్యారు.

రాష్ట్రంలో నాలుగు రోజులు

అతి భారీ వర్షాలు..

జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నేడు, రేపు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిజామాబాద్, జయశంకర్, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, భువనగిరి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.

తెలంగాణలో మిస్ యూస్

అవుతున్న గన్మెన్ల వ్యవస్థ..

మొన్న పైలెట్ రోహిత్ రెడ్డి నేడు చికోటి ప్రవీణ్..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: రాష్ట్రంలో ప్రైవేటు గన్మెన్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.. చాలాకాలంగా ప్రవేటు సెక్యూరిటీ గార్డ్స్ ప్రైవేటు గన్మెన్ల వ్యవహారం తీవ్ర

చర్చనీయాంశంగా మారిపోయింది ..ఇప్పుడు తాజాగా చికోటి ప్రవీణ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మరోసారి ప్రైవేట్ గన్మెన్ల పాత్రపైన పోలీస్ శాఖలు తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకొని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికివై కేటగిరి భద్రతను కల్పించింది.అంతటి భద్రత కలిగిన రోహిత్ రెడ్డి సెక్యూరిటీని మిస్ యూస్ ఏ రకంగా చేశాడో మనందరికీ తెలుసు.. ఈ వార్త తెలంగాణ పోలీస్ శాఖతో పాటు తెలంగాణ ప్రభుత్వంలో కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఫోటోషూట్ కోసం వై క్యాటగిరి సెక్యూరిటీని మిస్ యూజ్ చేయడం పట్ల బహిరంగంగానే పైలెట్‌పైన విమర్శలు వ్యక్తం అయ్యాయి. రోహిత్ రెడ్డి సమాధానం చెప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన ఆన్సర్ ఎవరికీ సమర్థవంతంగా అనిపియ్యలేదు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డి ఇష్యూ మరవకముందే నిన్న లాల్ దర్వాజా బోనాల దగ్గర అత్యంత వివాదాస్పదితులైన చికోటి ప్రవీణ్ చేసిన హంగామా మరోసారి గన్మెన్ల వ్యవస్థ పరిస్థితి ఏ రకంగా ఉందో గుర్తు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన చీకోటి ప్రవీణ్ తన ముగ్గురు ప్రైవేటు గన్మెన్లతో లోపటికి వెళ్ళేందుకు ప్రయత్నించారు. అక్కడే సిద్ధంగా ఉన్న హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రవీణ్‌ను అడ్డుకోవడంతో పాటు అతని వెనకాల ఉన్నటి సెక్యూరిటీని కూడా ఆపారు.ఆ సమయంలో వాళ్ళ దగ్గర ఉన్న వెపన్స్‌ని గుర్తించిన హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ అధికారులు వెంటనే ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకొని పక్కకు వెళ్లి విచారించారు. దీంతో కొద్దిసేపు అక్కడ గందరగోళం నెలకొన్నప్పటికీ పోలీసులు మాత్రం సీరియస్‌గా ఆ ముగ్గురి దగ్గర ఉన్న వెపన్స్‌ని లాక్కొని పరిశీలించారు.

అంతేక అక్కడ చికోటి ప్రవీణ్ గన్మెన్ల వ్యవహారం బయటకు వచ్చింది. ఎక్స్ సర్వీస్ మెన్‌లు, ఎక్స్ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తుల దగ్గర ఉన్న వెపన్స్‌కి సంబంధించిన లైసెన్సులు సరిగా లేవని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు హైదరాబాద్ పోలీసులు.

ఇస్రో నుంచి

గుడ్ న్యూస్..!

రెండో కక్ష్య కూడా విజయవంతం.. ఈ సారి గురి తప్పేదేలే..

ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, జూలై 17: చంద్రయాన్ 3 ఉపగ్రహం ప్రణాళిక ప్రకారం ట్రాక్‌లో ఉందా? అనే ప్రశ్న యావత్ దేశం ఆలోచిస్తోంది. అయితే, దీనికి సమాధానం దొరికింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శుభవార్త ప్రకటించింది.. అంటే చంద్రయాన్ 3 ఉపగ్రహాన్ని రెండో కక్ష్యలోకి చేర్చే ప్రయత్నం విజయవంతంగా పూర్తయింది.

చంద్రయాన్ 3 అంతరిక్ష నౌక గురించి ముఖ్యమైన సమాచారం విడుదల చేసింది ఇస్రో. దీంతో ఉపగ్రహం ప్రతి దశలోనూ విజయవంతంగా కదులుతున్నట్లు తెలిసింది. చందమామను చేరేందుకు జూలై 14న భూమి నుంచి బయలుదేరిన చంద్రయాన్-3 మిషన్ ఇస్రో శాస్త్రవేత్తల పర్యవేక్షణలో స్పేస్ క్రాఫ్ట్ విజయవంతంగా ప్రయాణిస్తుంది.. ప్రయోగంలో భాగంగా ఇప్పటికే ఒకసారి మిషన్ కక్ష్యను పెంచిన ఇస్రో శాస్త్రవేత్తలు.. ఇవాళ రెండోసారి మూన్ మిషన్ కక్ష్య పెంపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశారు. ఇది భారతీయుల్లో సంతోషాన్ని నింపింది.

14
బీచ్‌లో ఎలన్ మస్క్,జుకర్ బర్గ్ ఎంజాయ్.. దీనిపై మస్క్ ఏమన్నారంటే..?
ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17: ఎలన్ మస్క్ , జుకర్ బర్గ్ ..ఇద్దరి మధ్యా పోటీ..ఇటు ట్విట్టర్ అటు ఫేస్ బుక్ .తాజాగా ట్విట్టర్ కు పోటీగా మెటా థ్రెడ్స్ యాప్ ను తీసుకొచ్చింది. ఈ థ్రెడ్స్ దెబ్బకు ట్విట్టర్ విలవిల్లాడిపోయింది. అటువంటి దిగ్గజ సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ అయిన ట్విట్టర్ అధినేత మస్క్, మెటా సీఈవో మార్క్ జుకర్ బర్గ్ మధ్య వ్యాపార పోటీ ఎప్పుడు ఉంటుంది. అటువంటి వీరు ఇద్దరు కలిసిపోయారా? అనేలా ఉన్న ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎలాన్ మస్క్ , జుకర్ బర్గ్ ఇద్దరు కలిసి బీచ్ లో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరి సాన్నిహిత్యం చూస్తే ఇద్దరు కలిసిపోయారా? అనేలా ఉంది.ఇంతకీ వీరిద్దరు నిజంగానే కలిసిపోయారా..? లేదా టెక్ మాయాజాలమా? అనేది కూడా తెలియనంతగా ఉందీ ఫోటో..దీని వెనుకు ఉన్న అసలు కారణమేంటీ? టెక్ మాయాజాలమా..అంటే నిజమే..వాళ్లిద్దరూ కలిసి ఫోటోలు దిగలేదు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాయ ఇదంతా.. ఓ ట్విటర్ యూజర్.. వాళ్లిద్దరూ కలిసి దిగినట్టుగా ఫోటోలు క్రియేట్ చేసి అదే సోషల్ మీడియాలో పోస్ట్ చేయటంతో వీరి ఫోటోలు రచ్చ రచ్చ చేస్తున్నాయి. ఈ మోస్ట్ సెన్సేషనల్ పర్సన్స్ ఫొటోలకు ఇంగ్లిష్‌లో 'గుడ్ ఎండింగ్' అనే క్యాప్షన్ జోడించి ట్విటర్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో మస్క్, జుకర్‌బర్గ్ ఇద్దరూ బీచ్‌లో ఓ జంట ఫోటోషూట్‌లో పాల్గొన్నట్లుగా ఉన్నారు.ఈ ఫోటోలను ట్విటర్‌లో షేర్ చేసిన కొద్దిసేపటికే 70 లక్షల మంది చూడటం మరో లక్ష మందికి పైగా లైక్ కొట్టటం అంతా జరిగిపోయాయి. ఈ ఫొటోలు వైరల్ కావడంతో మస్క్ మామ కూడా స్పందిస్తు..స్మైలింగ్ ఎమోజీతో రిప్లై ఇచ్చారు.

16 వందల లీటర్ల చనుబాలు దానం..

వేలాది చంటిబిడ్డల కడుపు నింపిన
మాతృమూర్తికి దక్కిన గిన్నిస్ అవార్డ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, హైదరాబాద్, జూలై 17: మనకు కనిపించే ప్రత్యక్ష దేవత అమ్మ. మనకు జన్మనివ్వడమే కాదు.. మంచి ఆరోగ్యం ప్రసాదిస్తుంది అమ్మే.. పుట్టిన వెంటనే తాగే మురిపాలే పిల్లలకు పౌష్టికాహారం అందిస్తుంటాయి. మాతృత్వం వరమని, దానితోనే పరిపూర్ణత సిద్ధిస్తుందని చాలా మంది తల్లులు నమ్ముతుంటారు. బిడ్డ పుట్టింది మొదలు ఐదేళ్ల వరకు తల్లి ఇచ్చే పాలే బిడ్డకు పౌష్టికాహారం.. అయితే కొందరు తల్లులు అనారోగ్య కారణవాల్లనో.. వీలుకాకో పిల్లలకు పాలు ఇవ్వలేకపోతున్నారు. తల్లి పాలకు దూరమై చాలా మంది చిన్నారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇలాంటి వారికి అమ్మలా ఆదుకుంటోంది అమెరికాకు చెందిన ఎలిసాబెత్ ఆండర్సన్ సియోర్రా అనే మాతృమూర్తి. తన ఇద్దరు బిడ్డలకే కాదు కొన్ని వేల మందికి మురిపాలు పంచిపెట్టిన దేవతగా ఆమెను గుర్తించింది గిన్నిస్ వరల్డ్ రికార్డు బ్యూరో. ఇది ఏ తల్లికి దక్కని అదృష్టం. ఏ తల్లి సాధించనలేని గొప్పదనం. ఏ తల్లీకి రాని అరుదైన అత్యద్భుతమైన అవకాశం. ఎలిసాబెత్ సాధించిన బ్రేకింగ్ తల్లిపాల దానం గురించి ఎంత చెప్పినా తక్కువే అనటంలో అతిశయోక్తిలేదు.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు,
భయాందోళనలో ప్రయాణీకులు

ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్, జూలై 17: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. లోకో పైలట్ అప్రమత్తమవ్వటంతో పెను ప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్ లోని భోపాల్ - ఢిల్లీ వందేభారత్ రైలులో ఈ ప్రమాదం సంభవించింది. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వందేభారత్ రైళ్ల ప్రమాదం కలవర పెడుతున్న క్రమంలో రైలులో మంటలు చెలరేగటం ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లో ఇయ్యాల సోమవారం తెల్లవారుజామున 5.40 గంటలకు భోపాల్ నుంచి బయలుదేరి హజ్రత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు ఇంజిన్‌కు ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన లోకోపైలట్ కుర్వాయి కేథోరా స్టేషన్‌లో రైలును నిలిపివేయటంతో పెను ప్రమాదం తప్పింది. రైలులోకి ఓ కోచ్ లో బ్యాటరీ బాక్స్ లో బంటలు చెలరేగినట్లుగా తెలుస్తోంది. ఈ ప్రమాదం జరిగిన వివరాల ప్రకారం..సోమవారం ఉదయం వందే భారత్ రైలు భోపాల్ నుంచి ఢిల్లీ బయలుదేరింది. ఈ క్రమంలో రాణికమలాపాటి స్టేషన్ నుంచి ప్రమాదం మొదలైన తరువాత కుర్వాయి స్టేషన్ వద్ద రైలులోని బ్యాటరీ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో రైల్వే సిబ్బంది మంటలను గుర్తించి లోకో పైలట్ ను అప్రమత్తం చేయటంతో రైలును కేథోరా స్టేషన్‌లో నిలిపివేయటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంతో భయాందోళనలకు గురి అయిన ప్రయాణీకులు రైలు దిగిపోయారు.

శాంతించిన యమునమ్మ....
205.45 మీటర్లకు తగ్గిన నీటి మట్టం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ జూలై 17: ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, జారండ్ రాష్ట్రాల్లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాదిన వరదలు పోటెత్తాయి. భారీ వర్షాలకు యమునా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. అయితే ప్రస్తుతం యమునా నది శాంతించింది. యమునా నీటి మట్టం ఉదయం 6 గంటలకు 205.45 మీటర్లకు చేరింది. సాయంత్రానికి యమునా నది నీటి మట్టం 205.22 మీటర్లకు చేరే అవకాశం ఉందని కేంద్ర జల సంఘం తెలిపింది. యమునా నది ప్రమాదకర స్థాయి 205.33 మీటర్లుగా ఉన్నది. వారం రోజులపాటు యమునా నది వరదలు దేశ రాజధాని ఢిల్లీని కుదిపేశాయి.ఎగువ రాష్ట్రాల్లో వరదలతో చరిత్రలో తొలిసారి యమునా నదిలో నీటిమట్టం 208.75 మీటర్లకు చేరింది. ఆరు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, దుకాణాలు, కాలనీల నుంచి వరద నీటి తొలగింపు కార్యక్రమం మొదలైంది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వరద బాధితులకు రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించారు.యమునా నది వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద సహాయక శిబిరాలు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగనున్నాయి. ప్రభావిత జిల్లాలైన ఈస్ట్, నార్త్ ఈస్ట్, నార్త్ వెస్ట్-A, నార్త్, సెంట్రల్, సౌత్ ఈస్ట్‌లలోని ఎయిడెడ్, ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలలను ఢిల్లీ ప్రభుత్వం సోమవారం, మంగళవారం మూసివేసింది.

పిల్లలు పుట్టలేదని దంపతుల
ఆత్మహత్యాయత్నం.. 6 రోజులు పోరాడి మృతి..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: పిల్లలు పుట్టలేదని దంపతుల ఆత్మహత్యా యత్నం చేసి.. గత ఆరు రోజులుగా మృత్యువుతో పోరాడి నేడు ఇద్దరు మృతి చెందారు. వివాహమై 5 సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు పుట్టడం లేదన్న మనస్థాపంతో గడ్డి మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది..దంపతులు ఇద్దరు 6 రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో నర్సాపూర్ మండలం హైమద్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మణ్ (31), రాణి (24) ఇద్దరికి పెళ్లి జరిగి ఐదు సంవత్సరాలు అవుతుంది కానీ ఇప్పటికీ పిల్లలు కాలేదు అనే బాధ వారిని తీవ్రంగా కలిచి వేసింది.. ఆరు రోజుల క్రితం ఇంట్లోనే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు ముందుగా హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు..ఇలా ఆరు రోజులు చికిత్స పొందుతూ, నిన్న రాత్రి 11 గంటలకు భర్త లక్ష్మణ్ మృతిచెందగా..నేడు తెల్లవారు జామున ఆరు గంటలకు భార్య రాణి మృతి చెందింది..లక్ష్మణ్ గత కొన్ని సంవత్సరాలుగా బొంతపల్లి లోని డ్రగ్స్ కంపెనీలో ప్రైవేట్ ఎంప్లాయ్‌గా పని చేస్తున్నాడు..ఇలా ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.

సోనియా గాంధీతో
సోనిపట్ మహిళా రైతుల డ్యాన్స్..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 17: కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీని హర్యానాలోని సోనిపట్ చు చెందిన మహిళా రైతులు కలుసుకున్నారు. సోనియాతో పాటు ఆమె కూతురు ప్రియాంక గాంధీ, కొడుకు రాహుల్ గాంధీతో కలిసి భోజనం చేశారు. ఢిల్లీలోని సోనియా గాంధీ అధికారిక నివాసంలో సోనిపట్ మహిళా రైతులు సందడి చేశారు. అనంతరం సోనియాతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ వివరాలకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ తాజాగా ట్విట్టర్ లో రిలీజ్ చేసింది.రాహుల్ గాంధీ ఇటీవల హిమాచల్ ప్రదేశ్ కు వెళుతూ హర్యానాలోని సోనిపట్ లో ఆగి రైతులను కలిసిన విషయం తెలిసిందే. మహిళా రైతులతో కలిసి వరి నాట్లు వేసిన రాహుల్.. వారితో చాలాసేపు ముచ్చటించారు. వారి కష్టసుఖాలతో పాటు కోరికలను తెలుసుకున్నారు. ఆ సందర్భంలో ఢిల్లీలోని రాహుల్ గాంధీ ఇంటిని చూడాలని ఉందంటూ మహిళా రైతులు తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. అయితే, తన ఇంటిని ప్రభుత్వం తీసేసుకుందని చెప్పిన రాహుల్.. తన తల్లి సోనియా గాంధీ ఇంటికి వారిని ఆహ్వానించారు.
ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి మహిళా రైతులను ఢిల్లీకి పిలిపించుకున్న రాహుల్ గాంధీ.. తన తల్లి సోనియా గాంధీ ఇంట్లో వారికి విందు ఇచ్చారు. సోనియా, ప్రియాంక, రాహుల్ లతో కలిసి మహిళా రైతులు భోజనం చేశారు. అనంతరం సోనియా గాంధీ ఇంటిని కలియతిరిగి చూశారు. బయట లాన్ లో డ్యాన్స్ చేసిన మహిళా రైతులు.. సోనియా గాంధీని తమతో కలుపుకున్నారు. మహిళా రైతుల ప్రయాణం మొత్తాన్ని వీడియో తీసి, దానిని పార్టీ ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేయనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. ప్రస్తుతం ఈ వీడియోకు సంబంధించిన ట్రైలర్ ను రిలీజ్ పార్టీ రిలీజ్ చేసింది.

భార్య కోసం భర్త, ప్రియుడి కోసమే ఆమె..
శామీర్‌పేట్ కాల్పుల కేసులో తెరపైకి సంచలన విషయాలు..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 17: భార్యభర్తల మధ్య నలుగుతున్న పిల్లలు భార్య భర్త మధ్యలో ప్రియుడు లేదా ప్రియురాలు. ఇప్పుడు ఇవే విడాకులకు కారణం అవుతున్నాయి. తాజాగా శామీర్‌పేట కాల్పుల ఘటనలో ఇదే జరిగింది. భర్త మీద కోపంతో పాత స్నేహం ముదిరి బెడ్ రూమ్ వరకు దారి తీసింది. ప్రేమగా చూసుకోకపోవడమో, మూడో వ్యక్తి మీద మోజో.. కానీ కాపురాలు కూలుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సిద్దార్థ్ దాస్, స్మితకి 20 ఏళ్ల క్రితం పెళ్లి అయింది. ఇద్దరు పిల్లలున్నారు. మరి ఎక్కడ వీరికి మనస్పర్థలు వచ్చాయో తెలియదు కానీ భర్త తనకి అవసరం లేదని ఆమె అనుకుంది. వెంటనే పాత పరిచయం ఉన్న మనోజ్‌తో సన్నిహితంగా మెలిగింది. 2019 లో తన భర్త తనని వేధించకుండా కోర్ట్ నుండి ఆర్డర్స్ తీసుకుంది.అయితే ప్రియురాలు చాలు కానీ పిల్లలు వద్దు అనుకున్నాడు ప్రియుడు. అనుకున్న ప్రకారమే పిల్లలని కొట్టడం ప్రారంభించాడు. ఇది భరించలేని కొడుకు బాలల సంరక్షణ కమిటీ కి పిర్యాదు చేసాడు. దింతో **CWC** అధికారులు తండ్రికి సమాచారం అందించారు. వైజాగ్ నుండి తండ్రి వెంటనే..మనోజ్, భార్య స్మిత ఉంటున్న సెలెబ్రిటీ వీళ్లాకి వెళ్ళాడు. సిద్దార్థ్‌ను చూసిన మనోజ్ ఒక్కసారిగా షాక్ అయ్యాడు. అక్కడ మాట మాట పెరగడంతో, ఎయిర్ గన్‌తో కాల్పులు జరిపాడు మనోజ్. బయపడి పారిపోయిన సిద్దార్థ్ 100 కి డయల్ చేసి ఫిర్యాదు చేసాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకుని మనోజ్‌ని అరెస్ట్ చేశారు. భార్య తో కలిసి ఉండేందుకు సిద్దార్థ్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఓ వైపు భర్త ను చూసేందుకు ఇష్టపడని భార్య స్మితా.. పోలీస్ స్టేషన్ నుండి బంధువుల ఇంటికి వెళ్ళిపోయింది. రెండో రోజు భార్య స్టేట్మెంట్ రికార్డ్ చేస్తారని తెలియడం తో పోలీస్ స్టేషన్ కు వచ్చి స్మితా తో కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించారు. సిద్దార్థ్ ను చూసి ప్రియుడు మనోజ్ ఉన్న రూమ్ లోకి వెళ్ళిపోయింది. ఆమె తో ఒక్కసారి మాట్లాడి వెళ్తానని పోలీసులకు చెప్పడంతో పోలీసుల స్మితా వద్దకు వెళ్లి ప్రయత్నించిన పోలీసుల పైనే ఎదురు తిరిగింది స్మితా. తన భర్తతో కలసి ఉండటం ఇష్టం లేదనే కోర్టు నుంచి ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నానని..తనను మాట్లాడాలని బలవంతం చేయవద్దంటూ పోలీసులకు చెప్పడంతో వారు సిద్దార్థ్‌ను పంపించే ప్రయత్నం చేశారు.

అమిత్ షా చూస్తుండగా
రూ.2,300 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 17: దేశ వ్యాప్తంగా ఈరోజు రూ. 2,300 కోట్ల విలువైన డ్రగ్స్ ను ధ్వంసం చేశారు. అన్ని రాష్ట్రాల్లోని యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సులను సమన్వయం చేస్తూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మాదకద్రవ్యాలను ధ్వంసం చేసింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వర్చువల్ గా వీక్షించారు. 'డ్రగ్స్ అక్రమ రవాణా.. జాతీయ భద్రత' పేరుతో ఈరోజు కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎక్సర్ సైజ్ లో భాగంగా 1,44,000 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేశారు.
ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ ప్రతినిధి మాట్లాడుతూ... ఎన్సీబీ హైదరాబాద్ యూనిట్ 6,590 కేజీల డ్రగ్స్ ను సీజ్ చేసిందని ఇండోర్ యూనిట్ లో 822 కేజీలు, జమ్మూకశ్మీర్ యూనిట్ లో 4,069, గుజరాత్ యూనిట్ లో 2,458, హర్యానా యూనిట్ లో 4,069 కేజీలు ధ్వంసం చేసినట్టు తెలిపారు.
మధ్య ప్రదేశ్‌లో అత్యధికంగా 1,03,884 కేజీలను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.

రేపు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

ఇయ్యాల్టి న్యూస్, తిరుమల , జూలై 17: రేపు 18న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల చేయనున్నారు. టీటీడీ షెడ్యూల్ ప్రకారం.. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా అక్టోబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జులై 18వ తేదీ ఉదయం 10 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి.. టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.
కల్యా ణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకార సేవా టికెట్లను జులై 21వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అక్టోబరు నెల ఆంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జులై 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను గమనించి https://tirupatibalaji.ap.gov.in వెబ్‌సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలి.

గాలిలోనే పైలట్‌కు తీవ్ర అనారోగ్యం..
విమానం క్రాష్ ల్యాండింగ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 17: విమానం మార్గమధ్యంలో ఉండగానే పైలట్ తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో ప్రయాణికురాలు స్వయంగా విమానాన్ని ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో విమానం రన్‌వేకు సమీపంలో క్రాష్ లాండ్ అయ్యింది. అమెరికాలోని మసాచుసెట్స్‌లో గల విన్‌యార్డ్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన వెలుగు చూసింది. ఈ ప్రమాదం నుంచి మహిళ స్వల్పగాయాలతో బయటపడింది. అయితే, పైలట్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. న్యూయార్క్‌లోని వెస్ట్‌చెస్టర్ నుంచి బయలుదేరిన ఓ తేలికపాటి విమానం విన్‌యార్డ్ ఎయిర్‌పోర్టులో లాండయ్యే క్రమంలో పైలట్ అస్వస్థతకు గురయినట్టు అక్కడి అధికారులు తెలిపారు. దీంతో, మహిళా ప్యాసెంజర్ విమానాన్ని కిందకు దింపే ప్రయత్నం చేశారని అన్నారు. ఫలితంగా, అది రన్ వేకు సమీపంలో క్రాష్ లాండ్ అవ్వడంతో స్వల్పంగా దెబ్బతింది. మహిళకు స్వల్ప గాయాలే కావడంతో ఆమె చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయినట్టు మసాచుసెట్స్ పోలీసులు తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

టాలీవుడ్‌లో చిరు.. బాలీవుడ్‌లోఆలియా.. మధ్యలో రష్మిక.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: మెగా అభిమానుల్లో చిరు లీక్స్ సందడి కనిపిస్తోంది.తన జీవితం చాలా మారిపోయిందని అంటున్నారు నటి ఆలియా భట్. రజనీకాంత్, తమన్నా జంటగా నటిస్తున్న సినిమా 'జైలర్'.రష్మిక నటిస్తున్న లేడీ ఓరియంటెడ్ సినిమా 'రెయిన్‌బో'.మెగా అభిమానుల్లో చిరు లీక్స్ సందడి కనిపిస్తోంది. 'భోళా శంకర్'కి సంబంధించి ఇంట్రస్టింగ్ విషయాన్ని లీక్ చేశారు మెగాస్టార్. పవన్ సినిమాల్లో అప్పుడప్పుడూ తన ప్రస్తావన ఉంటుం దన్నారు. తన డ్యాన్సులకి తమ్ముడు స్టెప్పులేస్తుంటారని చెప్పారు. తొలిసారి తాను 'భోళాశంకర్' సినిమాలో, పవన్ మేనరిజాన్ని అనుకరించానని అన్నారు. తమ్ముడి పాట మస్తుందిలే అంటూ చిరు చేసిన సందడి వైరల్ అవుతోంది.

వావ్. 'ఇవానా' ఫొటోస్..

ఈ అందానికి దాసోహమే...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: లవ్ టుడే సినిమాలో హీరోయిన్ గా నటించి కుర్రకారును తనవైపు తిప్పుకున్న హీరోయిన్ 'ఇవానా'.. ఈ ఒక్క సినిమాతో ఈ వయ్యారి ఫాలోయింగ్ ఎంత పెరిగింది అంటే.. మాటల్లో కష్టమే. తాజాగా ఆ ముద్దుగుమ్మ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సొగసరి తాజా ఫొటోస్ తో కుర్రకారు వెర్రెక్కి పోతున్నారు. ఈ ఫొటోస్ పై మీరూ ఒక లుక్కేయండి.

చూసి మురవాలె.....

తగ్గేదేలే.... 'ఫరియా అబ్దుల్లా' హాట్ ట్రీట్ ఫొటోస్.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:
టాలీవుడ్ క్రేజీ హీరోయిన్స్‌లో ఒకరైన జాతిరత్నాలు హీరోయిన్ ఫరియా అబ్దుల్లా.. ప్రెసెంట్ ఫుల్ ఫార్మ్ లో ఉంది. హైదరాబాదీ లోకల్ అయిన ఈ అమ్మడు ఈ ఒక్క సినిమాతో యూత్ ను ఎట్రాక్ట్ చేసి ట్రేండింగ్‌లోకి వచ్చేసింది. సోషల్ మీడియాలో సైతం ఈ వయ్యారి హాట్ ఫొటోస్ కు కుర్రకారులో గట్టి ఫాలోయింగ్ ఉంది. ఇక తాజాగా ఈ అమ్మడు న్యూ ఫొటోస్ తో ఉర్రుతలూగిస్తుంది.

'ఆడిషన్స్‌కి వెళ్తే కూల్ డ్రింక్‌లో డ్రగ్స్ కలిపారు'..

క్యాస్టింగ్ కౌచ్‌పై నటి కామెంట్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: సినీ ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ పెద్ద దుమారమే లేపింది. పలువురు నటీమణులు ధైర్యంగా ముందుకొచ్చి తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను బయటపెట్టారు. ప్రముఖ టెలివిజన్ నటి రతన్ రాజ్‌పుత్ గతంలో తాను కూడా..ప్రముఖ టెలివిజన్ నటి రతన్ రాజ్‌పుత్ గతంలో తాను కూడా క్యాస్టింగ్ కౌచ్ బారిన పడ్డట్లు తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఆడియన్ కోసం ముంబయిలోని ఓషివారా సబర్బ్ హోటల్‌కి వెళ్లిన తనకు ఎదురైన సంఘటన గురించి తెల్పింది.ఓషివారా సబర్బ్ హోటల్‌లో ఆడిషన్‌కి నేను నా స్నేహితురాలిని తీసుకుని వెళ్లాను. ఆడిషన్ పూర్తయిన తర్వాత డైరెక్టర్‌కి మీ వర్క్ నచ్చింది, మీటింగ్‌కి వెళ్లండని ఒక కో ఆర్డినేటర్ చెప్పాడు. మీటింగ్ కోసమని పై అంతస్తుకి వెళ్లాను. వద్దంటున్నా కూల్ డ్రింక్ తాగమని బలవంతం చేశారు. ఆ కూల్ డ్రింక్ తాగిన తర్వాత ఎందుకో తేడాగా అనిపించింది. మరో ఆడిషన్ ఉంటుంది దానికి హాజరుకావాలని చెప్పడంతో మేము ఇంటికి వెళ్లాము.మేము ఇంటికి వచ్చిన కొన్ని గంటల తర్వాత నాకు ఫోన్ వచ్చింది. తాము చెప్పిన ప్రదేశానికి రమ్మని చెప్పారు. నేను నా బాయ్‌ఫ్రెండ్‌తో వెళ్లాను. అక్కడ ఉన్న ఓ గదిలో బట్టలన్నీ చిందరవందరగాపడి ఉన్నాయి. ఓ అమ్మాయి స్పృహ లేకుండా నేలపై కనిపించింది. ఓ వ్యక్తి వచ్చి ఇతను ఎవరు? అని నా బాయ్ ఫ్రెండ్ గురించి అడగగా నా తమ్ముడని అబద్ధం చెప్పాను. ఎందుకో అక్కడి వాతవరణం తేడాగా అనిపించేసరికి వెంటనే అక్కడి నుంచి బయటపడ్దాం' అని క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని నటి రతన్ రాజ్‌పుత్

వెల్లడించింది.కాగా రతన్ రాజ్‌పుత్ 'అగ్లే జనమ్ మోహే బితియా హై కిజో', 'మహాభారత్', 'సంతోషి మా' వంటి సీరియల్స్‌లో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. సల్మాన్ ఖాన్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న రియాలిటీ షో బిగ్ బాస్ 7లో కూడా ఆమె పాల్గొంది. ఇప్పటికీ ఇలాంటి విషయాలు బయటపెట్టకపోతే ఎంతో మంది మోసపోయే అవకాశముందపి రతన్ పేర్కొంది.

కొరటాల ప్లాన్ మాములుగా లేదుగా.. సీనియర్ ఎన్టీఆర్, శ్రీదేవి జోడీ గుర్తుచేసేలా...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: ఆ స్పీడ్ ఏంటి? ఆ దూకుడేంటి? అని తారక్‌ని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. అందరు హీరోలు వరుసగా సినిమాలు చేస్తున్నారు.. మా హీరో ఇంకా మొదలుపెట్టనే లేదు అంటూ ఆఫ్టర్ ఆర్ఆర్ఆర్, తారక్ సినిమా కోసం ఎదురుచూసిన ఫ్యాన్స్.. ఇప్పుడు వరుస అప్‌డేట్స్ వింటూ పండగ చేసుకుంటున్నారు. ట్రిపుల్ ఆర్ తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో దేవర మూవీ చేస్తున్నారు తారక్. సినిమా స్టార్ట్ అయి జస్ట్ మూడు నెలలు అయిందో లేదో, అప్పుడే ఐదు షెడ్యూల్స్ కంప్లీట్ చేశారు. ఈ స్పీడ్ గురించే మాట్లాడుకుంటున్నారు జనాలు. కమిట్‌మెంట్, హార్డ్ వర్క్, డెడికేషన్, ప్లానింగ్ ఉండబట్టే ఇది సాధ్యమైందని టీమ్‌ని ప్రశంసిస్తున్నారు.అయితే మాస్ అంటున్నారు. కమర్షియల్ అంటున్నారు.. పనిలో పనిగా పాటల విషయంలోనూ కాస్త ఎక్కువ ఫోకస్ పెట్టండి అని రిక్వెస్టులు పంపిస్తున్నారు ఫ్యాన్స్. సీనియర్ ఎన్టీఆర్, శ్రీదేవి జోడీ గుర్తుకు రాగానే ఆకు చాటు పిందె తడిసే పాట కళ్ల ముందు కదులుతుంది. ఇప్పుడు తారక్, జాన్వీ మధ్య కూడా ఆ రేంజ్ పాట ఉండేలా చూడమని సజెషన్స్ ఇస్తున్నారు నందమూరి అభిమానులు.

చందమామతో పోటీ... పర్పుల్ డ్రెస్‌లో వావ్ అనిపిస్తున్న రష్మీ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17:
టెలివిజన్ స్టార్ యాంకర్ గా అందరికి సుపరిచితం రష్మీ గౌతమ్. పలు టీవీషోలతో మంచి గుర్తింపు తెచ్చికుంది ఈ భామ. బుల్లితెరపైనే కాదు సినిమాల్లో కూడా చేస్తూ ఆకట్టుకుంటుంది. గుంటూరు టాకీస్, అంతకు మించి చిత్రాలతో మెప్పించింది. ఇటీవల నందుకి జోడిగా బొమ్మ బ్లాక్ బస్టర్ చిత్రంలో కథానాయకిగా నటించింది. తాజాగా సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నాయి.

బోల్డ్ సీన్స్.. 'బేబీ' క్లారిటీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన సినిమా 'బేబీ'. సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 14న విడుదలై.. వసూళ్లను కొల్లగొడుతోంది. ముఖ్యంగా బేబీ మూవీని చూసేందుకు యువత పోటెత్తుతున్నారు. ఈ సినిమాలోని బోల్డ్ సీన్స్ కూడా చర్చనీయాంశమయ్యాయి.ఈ నేపథ్యంలో హీరోయిన్‌గా తొలి సినిమాలోనే బోల్డ్ సీన్స్‌లో నడించడంపై వైష్ణవి చైతన్య స్పందించింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. రొమాన్స్, లిప్‌లాక్ సీన్లలో నటించడం చాలా కష్టమని, కానీ బేబీ టీమ్ తనను కంఫర్ట్‌గా చూసుకుందని చెప్పింది. ఆ సీన్ చేసే రోజు సెట్లో చాలా తక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడ్డారని తెలిపింది.బోల్డ్ సీన్స్ చేసే సమయంలో విరాజ్ అశ్విన్ కూడా సాయపడ్డాడని వైష్ణవి చైతన్య వివరించింది. "సినిమా కోసం ఇంత వరకూ చాలా సీన్లు చేశాం. ఇది కూడా అలాంటిదే అనుకో.. జస్ట్ మనం నటిస్తున్నామంతే" అని ధైర్యం చెప్పాడని తెలిపింది.ఆ సమయంలో ఆయా సీన్స్‌ను తాను సన్నివేశంలో భాగంగానే చూశానని చెప్పుకొచ్చింది. సినిమా చూశాక ఇంట్లో వాళ్లు కూడా అలాగే ఆలోచించారని చెప్పింది. సినిమాను పూర్తిగా చూసిన తర్వాత ఆ లిప్‌లాక్, బోల్డ్ సీన్స్ గుర్తుండవని, అంతకు మించిన భావోద్వేగాలు అందులో చాలా ఉన్నాయని తెలిపింది.

ఎట్టకేలకు బాయ్ ఫ్రెండ్ ఫోటో షేర్ చేసిన ఇలియానా.. అతను ఎవరంటే

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: హాట్ బ్యూటీ ఇలియానా ప్రస్తుతం సినిమాలు తగ్గించిన విషయం తెలిసిందే. తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణించిన ఈ భామ. ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది. అలాగే హిందీలోనూ అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ హిందీలో ఆశించిన స్తాయిలో ఆకట్టుకోలేకపోయింది. దాంతో ఈ అమ్మడు మూవీ కెరీర్ ముగిసిపోయింది. హిందీలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ప్రేమలో పడటం, బ్రేకప్ జరిగిపోవడం.. ఆతర్వాత డిప్రషన్ లోకి వెళ్లడం అంతా చకచకా జరిగిపోయాయి. అదే సమయంలో ఇలియానా చాలా లావుగా మారిపోయింది. తెలుగులో తిరిగి ఎంట్రీ ఇవ్వాలని చేసింది. రవితేజ నటించిన అమర్ అక్బర్ ఆంటోని సినిమాలో నటించింది. కానీ సినిమా కూడా ఫ్లాప్ అవ్వడంతో మళ్లీ సినిమాల్లో నటించలేదు ఇలియానా.ఇక ఇప్పుడు తిరిగి సన్నజాజిలా మారిపోయింది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉండే ఇలియానా నిత్యం హాట్ హాట్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాను ప్రగ్నెంట్ అని షాక్ ఇచ్చింది. బేబీ బంప్ తో ఫోటోలను షేర్ చేసింది. ప్రతి రోజు తన బేబీ బంప్ ఫోటోలను నెట్టింట పంచుకుంది. అయితే ఇంతవరకు ఇలియానా తన బాయ్ ఫ్రెండ్ ఎవరి అన్నది మాత్రం చెప్పలేదు. తన బాయ్ ఫ్రెండ్ ఎవరు అన్నది ఎక్కడా కూడా రివీల్ చేయలేదు. తాజాగా తన బాయ్ ఫ్రెండ్ ను రివీల్ చేసింది. తాజాగా తన బాయ్ ఫ్రెండ్ ఫోటోను షేర్ చేసింది. అయితే ఇలియానా కత్రినా కైఫ్ తమ్ముడు సెబాస్టియన్ లారెంట్ మిచెల్‌తో ఇలియానా లవ్ లో ఉందని.. గతంలో వార్తలు వచ్చాయి. కానీ ఈ ఫొటోలో ఉన్నది మాత్రం సెబాస్టియన్ కాదు అని అంటున్నారు. మరి అతడి పేరు ఇలియానా బయటపెడుతుందేమో చూడాలి.



హంసకు పోటీ.. ట్రెండీ డ్రెస్‌లో కావ్య..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 17: చైల్డ్ ఆర్టిస్ట్‌గా తెలుగు తెరకు పరిచయం అయింది కావ్య కళ్యాణ్ రామ్. గంగోత్రి, ఠాగూర్, బన్నీ లాంటి సినిమాల్లో బాలనటిగా ఆకట్టుకుంది. 2022లో వచ్చిన మసూద మూవీతో కథానాయకిగా మారింది ఈ వయ్యారి. తర్వాత బలగం చిత్రం బ్లాక్ బస్టర్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల తార. కీరవాణి తనయుడు శ్రీసింహాకి జోడిగా 'ఉస్తాద్' చిత్రంలో కథానాయకిగా చేసింది ఈ వయ్యారి. ఈ చిత్రం ఆగష్టు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838